నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023
RANGAREDDY
పేజీలు PAGES : 12


## కాంగ్రెస్ జిమ్మిక్కులను నమ్మొద్దు

కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

కాంగ్రెస్‌లో ప్రతి ఒక్కరూ సీఎం అభ్యర్థులే

ఓట్ల కోసమే 'గ్యారెంటీ' ఎర.. ప్రజలు మోసపోయి గోస పడొద్దు

ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి

9



కొడంగల్ పట్టణంలో జరిగిన ఆటోడ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి





యాచారం : ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళలు

## ప్రచారంలో గులాబీ హవా

పల్లెల్లో హోరెత్తుతున్న బీఆర్‌ఎస్ ప్రచారం

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన

గులాబీపార్టీకి నీరాజనం పలుకుతున్న ప్రజలు

మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ మద్దతు తెలుపుతున్న సబ్బండ వర్ణాలు

ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థుల హవా కొనసాగుతున్నది. భారీ ర్యాలీలు, సభలతో పల్లెలు, పట్టణాల్లో ప్రచారం హోరెత్తుతున్నది. పార్టీ శ్రేణులు తెలంగాణ సర్కార్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ గులాబీ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారు.

–న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

లోపలి పేజీల్లో..



3 గంటల కరెంటు కాంగ్రెస్ విధానమంటేనే ఉలిక్కిపడుతున్న రైతాంగం

పెద్ద మోటర్లతో జిల్లా రైతులపై రూ.1200కోట్ల భారం

కాలిపోయే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లతో రైతులకు కష్టాలు తప్పవు

రాత్రిళ్లు మళ్లీ లాంతర్లతో పొలాలకు వెళ్లాల్సి వస్తదంటున్న అన్నదాతలు

### కాంగ్రెస్ హయాంలో కరెంటు లేక పంటలు ఎండిపోయేవి..



కాంగ్రెస్ హయాంలో సమయానికి కరెంట్ లేక పంటలు ఎండిపోయేవి. రాత్రిపూట మోటర్లు పెట్టడానికి బావులవద్దకు పోయి పాములు, తేళ్ల కాటుకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. నేడు సీఎం కేసీఆర్ అందిస్తున్న నాణ్యమైన 24 గంటల కరెంట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు నిండినవి. రాత్రి పొలాల దగ్గరికి పోయే తిప్పలూ తప్పినయి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులకు 3గంటల కరెంట్ చాలు.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నది. అది అసలు సాధ్యం కాదు. లోవోల్టేజీ సమస్య ఏర్పడి మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. అంతేకాకుండా బోరుబావులు ఎండిపోయే పరిస్థితి వస్తుంది. కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులొస్తాయి. నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న కేసీఆర్‌నే మళ్లీ గెలిపించుకుంటాం.

- ప్రభాకర్, రైతు, కమ్మెట గ్రామం, చేవెళ్లటౌన్

# రేవంత్ అజ్ఞానంపై రైతుల ఆగ్రహం

**10 హెచ్‌పీ మోటర్లతో రైతులపై మోయలేని భారం..**

సెంటర్ స్ప్రెడ్‌లో..

**వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు..** రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడాలి.. అన్న రేవంత్ వ్యాఖ్యలపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకే గతంలో కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలను చవిచూసిన రైతులు.. మరోసారి ఆ పార్టీ విధానాలను విని ఉలిక్కిపడుతున్నారు. అప్పటి కరెంటు కోతలు, ఆగమైన బతుకులను గుర్తు చేసుకుని కలవరపడుతున్నారు. పెద్ద మోటర్లతో బోర్లలో ఊట తగ్గి పొలమంతా పారే పరిస్థితి ఉండదన్నారు. లోవోల్టేజీ సమస్య ఏర్పడి మోటర్లు, బోర్లు కాలిపోయి మొదటికే మోసం వస్తుందని అంటున్నారు. ఇప్పుడున్న 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్ల స్థానంలో 10 హెచ్‌పీని ఏర్పాటు చేయడమంటే జిల్లా రైతులపై రూ.1200కోట్ల మోయలేని భారం పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సీఎం కేసీఆర్ చొరవతో స్వరాష్ట్రంలో కరెంటు కష్టాలు తీరాయని, కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయంటున్నారు. రాత్రిపూట లాంతర్ల పట్టుకొని పొలాలకు వెళ్లే గడ్డు పరిస్థితులు వస్తాయని, మరోసారి సీఎం కేసీఆర్‌కే పట్టం కడుతామని అన్నదాతలు ముక్తకంఠంతో చెబుతున్నారు.

–రంగారెడ్డి, నవంబరు 17(నమస్తే తెలంగాణ)



కొత్తూరు : మల్లాపూర్ తండాలో బీఆర్‌ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్..